బీఆర్ఎస్‌కు తిరుగులేదు..

- కారు గుర్తుకు ఓటేద్దాం.. అభివృద్ధిని కొనసాగిద్దాం
- ఎన్నికల ప్రచారంలో ఎంపీ రాములు, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న కొప్పునూరు గ్రామస్తులు

చిన్నంబావి, నవంబర్ 24: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తిరుగులేదని నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం రాత్రి మండలంలోని కొప్పునూరులో డాక్టర్ మాదాసి కురుమ విజయ్ మండలం నాయకులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని గజమాలతో సన్మానించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక సీఎం కేసీఆర్ సారథ్యంలో రైతుల గోసను తీర్చేందుకు ఉచిత విద్యుత్, సాగునీరు తీసుకురావడంతో నేడు వ్యవసాయం ఒక పండుగలా మారిందన్నారు. బీఆర్ఎస్‌తోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన అందుతుందన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి ఇంటికీ అందాయని పార్టీలకతీతంగా అన్నివర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు. రాష్ట్రంలో ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. అదేవిధంగా కులవృత్తులకు ప్రోత్సాహాన్ని అందిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు పాటుపడుతున్నారన్నారు. సంక్షేమ పథకాలు ఇలాగే అమలు కావాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. కొల్లాపూర్ ఎమ్మెల్యేగా బీరంను ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకట్రామమ్మ, ఎంపీపీ సోమేశ్వరమ్మ, సర్పంచ్ నంది కౌసల్య ఎంపీటీసీ తగరం లక్ష్మి, ఉప సర్పంచ్ ఆనంద్‌యాదవ్, కోఆప్షన్ మెంబర్ ఖాజ, గ్రామ అధ్యక్షుడు దేగ శేఖర్, నాయకులు చిన్నారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, గోపాల్‌నాయుడు, వెంకట్‌రెడ్డి, మురళి, అమ్మ ధర్మారెడ్డి, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రచారానికి జన నీరాజనం

గులాబీ పార్టీ నేత వాహనంపై కాంగ్రెస్ వర్గీయుల దాడి

- ఘటనా స్థలానికి వెళ్తున్న పోలీసు వాహనంపై రాళ్లతో దాడి
- ధ్వంసమైన వాహనం.. సీఐకి తప్పిన ప్రమాదం

కొల్లాపూర్, నవంబర్ 24: కొల్లాపూర్ మండలంలో బీఆర్ఎస్ మండల నాయకుడు, కొల్లాపూర్ సింగిల్‌విండో వైస్ చైర్మన్ హుజూర్‌శ్రీనివాస్‌యాదవ్ గురువారం మధ్యరాత్రి తన వాహనంలో తన స్వగ్రామం మొలచింతపల్లి వెళ్తుండగా, కాంగ్రెస్ నాయకుడు మాజీమంత్రి జూపల్లి కృష్ణారావు వర్గీయులు కొందరు బైక్‌లతో వెంటాడి వాహనంపై, శ్రీనివాస్‌యాదవ్‌పై దాడిచేశారు. ఈ సమాచారం అందుకున్న కొల్లాపూర్ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ యాలాద్రి, తన సిబ్బందితో ఘటనా స్థలానికి వెళ్తుండగా మార్గమధ్యలో (అంజనగిరి సమీపంలో) కాంగ్రెస్ మూకలు తారసపడ్డారు. పోలీసువాహనంపై రాళ్లతో దాడి చేశారు. వాహనం నుంచి సీఐ బయటపడ్డారు. ఈ దాడిలో పోలీసు వాహనం అద్దాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని పోలీసులు చెప్పారు. తనపై కాంగ్రెస్‌కు చెందిన కొందరు దాడికి పాల్పడినట్లు బీఆర్ఎస్ నాయకుడు బాధితుడు శ్రీనివాస్‌యాదవ్ అదే రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదిలావుండగా విధి నిర్వహణలో ఉన్న పోలీస్ సీఐతో పాటు సిబ్బంది విధులకు అటంకం కల్పించి దాడికి పాల్పడిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. అయితే ఈ దాడిలో తమ పార్టీ కార్యకర్తలు లేరని, తమ వారిపై అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేయాలని బూకాయిస్తూ శుక్రవారం సాయంత్రం కాంగ్రెస్ అభ్యర్థి జూపల్లికృష్ణారావు, తమ కార్యకర్తలను సమీకరించి కొల్లాపూర్ పోలీస్ స్టేషన్ ఎదుట రెండుగంటల పాటు ధర్నా చేశారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

అభివృద్ధి చేసిన బీరంను గెలిపిద్దాం

కల్వరాలలో కారు గుర్తు ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నేతలు

వీపనగండ్ల, నవంబర్ 24: కొల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన బీరం హర్షవర్ధన్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ అన్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలో ఆయా గ్రామాల్లో కార్యకర్తలు ఇంటింటా తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. కొల్లాపూర్ ప్రాంతం అభివృద్ధే లక్ష్యంగా కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు ఎద్దుల సురేందర్ రెడ్డి, ఎండీ సర్దార్, ఎత్తం బాలస్వామి, బాల్‌చందర్, శేఖర్‌రెడ్డి, ఆంజనేయులు, కురుమయ్య పాల్గొన్నారు.

సాగునీళ్లందించిన గులాబీ పార్టీ

ముష్టిపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కార్యకర్తలు

పెద్దకొత్తపల్లి, నవంబర్ 24: వ్యవసాయానికి సాగు నీరందించిన బీఆర్ఎస్ పార్టీని ఎన్నికల్లో గెలిపిద్దామని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గణేశ్‌రావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ముష్టిపల్లి, యాపట్లలో బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలే ఎన్నికల్లో ఎమ్మెల్యే బీరంను గెలిపిస్తాయన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించి, పనులు పూర్తి చేశారన్నారు. మండలంలో రైతుల సాగునీటి కొరకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటుంటే ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఒప్పించి బాచారం హైలెవెల్ కెనాల్ పనులను మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే బీరందే అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రసాదరావు, ఎండీ.జహంగీర్, మల్లేశ్, ఉప సర్పంచ్ అజయ్ తదితరులు ఉన్నారు.

బీరం హర్షవర్ధన్‌రెడ్డితోనే అభివృద్ధి

కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డిని గెలిపించాలని కొల్లాపూర్‌లో ఒకటో వార్డులో ఓటర్లను కోరుతున్న పసుల సుజాత, నాయకులు

కొల్లాపూర్, నవంబర్ 24: బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డితోనే అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని వివిధ వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే బీరం గెలుపు కోసం ఇంటింటి ప్రచారం ఉధృతం చేశారు. పట్టణంలోని ఒకటో వార్డులో ఆ పార్టీ ఇన్‌చార్జి పసుల సుజాత మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలైన ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్, రైతుబంధు వంటి పథకాలు అందరికీ అందించారని అన్నారు. సుజాత నేతృత్వంలో గులాబీ శ్రేణులు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. మూడో వార్డు చుక్కాయపల్లిలో బీఆర్ఎస్ నాయకులు బడా గోపాల్‌యాదవ్, కుమ్మరి శేఖర్, నర్సింహ, నరేందర్ తదితరులు ప్రచారం చేశారు. 4వ వార్డులో కౌన్సిలర్ పస్పుల కృష్ణ, 8వ వార్డులో మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు బండల వెంకటస్వామి, 9వ వార్డులో మాజీ వైస్ ఎంపీపీ అహ్మద్‌ఘోరీ, 10వవార్డులో ఎల్ఐసీ పాష, 11వవార్డులో కౌన్సిలర్ బొరెల్లి కరుణ, 12వ వార్డులో హైమావతి ఎల్లాగౌడ్, 13వ వార్డులో శ్రీనివాస్‌గౌడ్, 14వ వార్డులో (నర్సింగరావుపల్లి) బోగ్యం చిట్టెమ్మారవీందర్, 15వ వార్డులో (చౌటబట్ల)కౌన్సిలర్ పోడేండ్ల సత్యం యాదవ్, 16వ వార్డులో పార్టీ ఇన్‌చార్జి తమటం వెంకటస్వామిగౌడ్, 17వ వార్డు కౌన్సిలర్ కృష్ణమూర్తి, 18వ వార్డు కౌన్సిలర్ కర్నె అలివేల వాసు, 19వ వార్డులో పార్టీ ఇన్‌చార్జి ఆకుతోట కిరణకుమార్, 20వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మీచారితో పాటు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మున్సిపల్ కోఆప్షన్‌సభ్యుడు రుక్మద్దిన్, కాడంశ్రీను తదితరులు ఇంటింటి ప్రచారం చేస్తూ బీరం హర్షవర్ధన్‌రెడ్డి కారుగుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అలాగే పట్టణంలో మసీదుల్లో ప్రార్థనలు చేసి బయటికి వస్తున్న ముస్లీంలను కారుగుర్తుకు ఓటేసి బీరం ను గెలిపించాలని ఎమ్మెల్యే బీరం సతీమణి బీరం విజయమ్మ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రంగినేని అభిలాశ్‌రావు అభ్యర్థించారు. మండలంలోని కుడికిళ్ల, నార్లాపూర్, మొలచింతపల్లి, సింగవట్నం, ఎన్మన్‌బెట్లలో బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం చేశారు.

భార్యను హతమార్చిన భర్త

- గ్యాస్ సిలిండర్‌తో బాదడంతో అక్కడికక్కడే మృతి
- జటప్రోల్‌లో ఘటన
- స్టేషన్‌లో లొంగిపోయిన భర్త

పెంట్లవెల్లి, నవంబర్ 24: గ్యాస్ సిలిండర్ ఎత్తి తలపై బాది భార్యను హతమార్చాడు భర్త. ఈ ఘటన శుక్రవారం పెంట్లవెల్లి మండలం జటప్రోల్‌లో చోటుచేసుకుంది. ఎస్సై బండారి సురేశ్ కథనం ప్రకారం.. జటప్రోల్‌కు చెందిన యాదగిరి, పెద్దకొత్తపల్లి మండలం కల్వకోలుకు చెందిన సువర్ణ(28)కు తొమ్మిదేళ్ల కిందట వివాహమైంది. హైదరాబాద్‌లో పని చేసుకుంటూ జీవిస్తున్నారు. వీరికి ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. తరచూ ఇద్దరూ గొడవపడేవారు. ఈ క్రమంలోనే విభేదాలు వచ్చి ఐదారు నెలలుగా సువర్ణ జటప్రోల్‌లో తన అత్తతో కలిసి ఉంటోంది. శుక్రవారం ఉదయం 8గంటల సమయంలో హైదరాబాద్ నుంచి జటప్రోల్‌కు వచ్చిన భర్త యాదగిరి భార్యతో గొడవకు దిగాడు. నాకు నా కుటుంబ సభ్యులకు నీ తల్లిదండ్రులతో కలిసి చేతబడి చేయించావని, అందుకే నా తమ్ముడు నరేశ్‌కు పిల్లలు ఇస్తలేరు అంటూ ఘర్షణకు దిగాడు. ఆగ్రహంతో ఊగిపోతూ పక్కనే ఉన్న గ్యాస్ సిలిండర్ ఎత్తి భార్య తలపై బాదాడు. దీంతో తల పగిలి సువర్ణ అక్కడికక్కడే మృతి చెందింది. అనంతరం యాదగిరి పెంట్లవెల్లి పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయాడు. ఈ ఘటనలో యాదగిరి, నరేశ్, పార్వతమ్మపై కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టినట్లు ఎస్సై బండారి సురేశ్ తెలిపారు.

బీఆర్ఎస్ ప్రచార జోరు

కోడేరు, నవంబర్ 24: మండలంలో బీఆర్ఎస్ శ్రేణులు ఆ పార్టీ అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి గెలుపు కోసం ముమ్మర ప్రచారం చేస్తున్నారు. కోడేరు, కోడేరు గుట్ట, ఖానాపూర్, ఎత్తం, బాడుగదిన్నె, జనుంపల్లి , తీగలపల్లి, నర్సాయపల్లిలో శుక్రవారం ఉదయం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రఘువర్ధన్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, బుచ్చారెడ్డి, మాజీ సర్పంచు మిద్దె కృష్ణయ్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్‌నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్, కోడేరు సర్పంచు వెంకటస్వామి,ఎంపీటీసీ నరసింహ, నరసింహారెడ్డి నాయకులు ఉన్నారు.

ఖానాపూర్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న రఘువర్ధన్‌రెడ్డి